ఇచ్చిన హామీ నెరవేర్చాలి

ఎస్ఎస్ఏ ఉద్యోగులతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 25 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రెగ్యులరైజ్ చేస్తామని సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్‌తో కలిసి ఆయన సందర్శించి, సంఘీభావం ప్రకటించారు. రేవంత్‌రెడ్డి నాడు ప్రతిపక్షంలో మాయమాటలు చెప్పి, ఇప్పుడు అధికారంలో ఉన్నా ఉద్యోగుల సమస్యల ఊసే తీయడం లేదని విమర్శించారు. ఉద్యోగుల దీక్షలతో విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి, పే స్కేల్ ప్రకారం జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్రిస్మస్ సందర్భంగా శిబిరం వద్ద ఉద్యోగులతో కలిసి ఆయన కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.

గోదావరిఖని : పాస్టర్లతో కలిసికేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

పండుగ కానుకలు ఏవీ?

గోదావరిఖని/కోల్‌సిటీ, డిసెంబర్ 25: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలో ప్రతి పండగను రాష్ట్ర ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేవారని, కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చాక ప్రజలు పండుగ చేసుకునే రోజులు పోయాయని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని గోదావరిఖనిలోని పలు చర్చిల్లో బుధవారం ఘనం గా వేడుకలు నిర్వహించారు. చిన్నారులు శాంతాక్లాజ్ వేషధారణలతో ఆకట్టుకున్నారు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి విశ్వాసులకు ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నగరంలోని పలు చర్చిలను సందర్శించి క్రైస్తవులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వం క్రిస్మస్ పండుగకు క్రైస్తవులకు కానుకలు పంపించేదని గుర్తు చేశారు. అనంతరం చందర్‌ను క్రిస్టియన్లు సన్మానించారు. చర్చిల పాస్టర్లు, బీఆర్ఎస్ నాయకులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

జూలపల్లి, డిసెంబర్ 25 : జూలపల్లి, కుమ్మరికుంట, పెద్దాపూర్, వడ్కాపూర్ గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జూలపల్లి, పెద్దాపూర్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ క్రైస్తవులతో కలిసి ప్రార్థనలు చేశారు.ఆయనను క్రైస్తవులు సన్మానించారు. నాయకులు సంకెండ్ల లక్ష్మణ్, తొగరు శ్రీనివాస్, గుండు సాగర్ గౌడ్, కల్లపెల్లి అంజయ్య పాల్గొన్నారు.

జూలపల్లి : రఘువీర్‌సింగ్ ను సన్మానిస్తున్న క్రైస్తవులు

ఎస్సారెస్పీ కాల్వలపై నిర్లక్ష్యపు నీడ

- శిథిలమైన కాల్వలు..కూలిన వంతెన
- కనిపించని ఉప కాల్వలు
- మరమ్మతు మరిచిన అధికారులు

జూలపల్లి వద్ద శిథిలమైన డీ-83 ప్రధాన కాలువ దుస్థితి

జూలపల్లి, డిసెంబర్ 25 : మండలంలోని ఎస్సారెస్పీ డీ-83 ప్రధాన కాలువలతోపాటు, ఉప కాలువల నిర్వహణ కరువై అధ్వాన్నంగా మారుతున్నాయి. డీ-86 ప్రధాన కాల్వ పరిధిలోని ఉప కాల్వలు దుస్థితిలో ఉన్నాయి. కాలువలకు లైనింగ్ పనులు చేపట్టి 24 ఏళ్లవుతున్నది. డిస్ట్రిబ్యూటరీలు, డ్రాప్ట్‌లు, పగుళ్లు పడిన లైనింగ్ అధికారుల నిర్లక్ష్య వైఖరిని వెక్కిరిస్తున్నాయి. పంటలకు సాగు నీరు పూర్తిస్థాయిలో అందక చివరి ఆయకట్టు రైతులు అవస్థలు పడుతున్నారు. మండల పరిధిలో నాలుగు చిన్నతరహా జలవిద్యుత్ ప్రాజెక్టులున్నాయి. ప్రధాన కాల్వ పరిధిలో 9ఆర్, 10ఎల్, 11ఎల్, 12ఎల్, 13ఆర్, 14ఎల్ ఉప కాలువలు దాదాపు 60 కిలోమీటర్ల పొడవున్నాయి. ఎస్సారెస్పీ సాగునీటిపై ఆధారపడి వేల ఎకరాల్లో రైతులు వరి, పత్తి, మక్క పంటలు పండిస్తున్నారు. ప్రధాన కాలువతోపాటు, ఉప కాలువల్లో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో సాగునీరు వృథా అవుతున్నది. కాలువలకు రెండు వైపులా పెద్ద పెద్ద వేప, తుమ్మ, ఈత చెట్లు పెరిగి పెకిలిస్తున్నాయి. కాలువల్లో గుంతలు ఏర్పడి బండరాళ్లు, పూడికతో నిండి ఉన్నాయి. ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారి కన్పించకుండా పోతున్నాయి. ఏండ్ల నుంచి ఎస్సారెస్పీ అధికారులు కాలువలకు మరమ్మతులు చేయించడం మర్చిపోయారు. మూడు నెలల కిందట కుమ్మరికుంట వద్ద ప్రధాన కాలువపై ఉన్న వంతెన దెబ్బతిని కుప్ప కూలిపోయింది. వంతెన పునఃనిర్మాణం చేపట్టకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం

పెద్దపల్లి కమాన్ : కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే విజయరమణా రావు

ధర్మారం : మాట్లాడుతున్న విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

మంథని, డిసెంబర్ 25: ఏసు క్రీస్తు బోధించిన శాంతి, ప్రేమ మార్గాలను అనుసరిస్తూ ప్రశాంత జీవనం సాగించాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంథనిలోని సీయోను, బేతేలు గాస్పెల్ ప్రార్థన మందిరాల్లో బుధవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు మంత్రి హాజరయ్యారు. క్రైస్తవులతో కలిసి ఆయన కేక్‌లు కట్ చేశారు. వారికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవుల సంక్షేమం, చర్చి అభివృద్ధి తమ వంతు సహకారం అందిస్తామని మంత్రి వెల్లడించారు. అనంతరం మంత్రిని సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, దైవ జనులు శ్రీనివాస్, పాస్టర్లు వల్లూరి ప్రభాకర్, దూడ మహేశ్, కలువల సామ్యూల్, సంఘం పెద్దలు అంకరి కుమార్, మంథని ప్రసాద్, అందె రమేశ్, చింతకుంట్ల ప్రేమ్‌కుమార్, దాసరి సదానందం, అంకరి ప్రకాశ్, ఈర్ల సదానందం పాల్గొన్నారు.

మంథని : మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్ బాబు

ధర్మారం,డిసెంబర్25: మండలంలోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పలు చర్చిలలో జరిగిన వేడుకల్లో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఆయా చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు.

పెద్దపల్లి కమాన్/పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 25 : జిల్లా కేంద్రంలోని సీఎస్ఐతో పాటు చర్చిల్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే సీహెచ్. విజయ రమణారావు పాల్గొని, కేక్ కట్ చేశారు. క్రిస్టియన్లకు శుభాకాంక్షలు తెలిపారు.మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 24: టీబీ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని టీబీ పర్యవేక్షకుడు దేవ తిరుపతి అన్నారు. నిమ్మనపల్లిలో బుధవారం టీబీ రహిత సమాజ నిర్మాణానికి ప్రజలకు అవగాహన కల్పించారు. రాగి నేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆద్వర్యంలో 100 రోజుల పథకంలో బాగంగా గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి టిబి పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో టిబి సోకినట్లయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం కె ప్రభాకర్, ఎంఎల్‌హెచ్ పి. సుస్మిత, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ యాదవ్, నోడల్ అధికారి లక్ష్మి, ఏఎన్ఎం తిరుమల, ఆశాలు, సుశీల గ్రామస్తులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అధికారులు

సర్టిఫికెట్లు పొందిన మహిళలతో లయన్స్ క్లబ్ సభ్యులు

సర్టిఫికెట్లు అందజేత

పెద్దపల్లి, డిసెంబర్25: లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి సహకారంతో కౌలటమ్‌కీన్ ఫౌండేషన్ పెద్దపల్లి ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పొందిన మహిళలకు బుధవారం స్థానిక క్రీసెంట్ పాఠశాలలో సర్టిఫికెట్లు అందజేశారు. స్వయం ఉపాధి (వృత్తి) శిక్షణ కింద ఎంబ్రాయిడరీ, టైలరింగ్‌లో 6 నెలల పాటు శిక్షణ పొందిన 130 మహిళలకు సర్టిఫికేట్లు పంపిణీ చేశామని ఫౌండే షన్ అధ్యక్షుడు సయ్యద్ వాజాహతుల్లా అయాజ్ తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షుడు వేల్పుల రమేశ్, సెక్రటరీ బోడకుంట రాంకిషన్, ట్రెజరర్ మీసాల సత్యనా రాయణ, సీనియర్ సభ్యులు బెల్లంకొండ జైపాల్ రెడ్డి, రేకులపల్లి శశాంక, మట్ట రాంరెడ్డి, కే మహేందర్ రావు, కే రాంచందర్, అప్పాల అంజయ్య, జామతే ఇస్లాం అధ్యక్షుడు సయ్యద్ జమీర్, ట్రైనింగ్ సెంటర్ ఇన్‌చార్జి, ట్రైనర్ రూబీనా బేగం, క్రీసెంట్ పబ్లిక్ స్కూల్ ఇన్‌చార్జి వాసియా తబస్సుమ్, సూపర్ వైజర్ అహ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.

పనితీరుకు నిదర్శనమే రోలింగ్ షీల్డ్

యైటింక్లయిన్‌కాలనీ, డిసెంబర్ 25 : వకీలుపల్లి గని ఉద్యోగుల పనితీరు భేష్ అని, వారి పనితీరుకు నిదర్శనమే గనికి రోలింగ్ షీల్డ్ వచ్చిందని జీఎం బండి వెంకటయ్య అన్నారు. సింగరేణి వేడు కల్లో వకీలుపల్లి గని పని తీరుకు గుర్తింపుగా సంస్థ సీఎండీ బలరాం నుంచి ఈ నెల 23న కొత్తగూడెంలో గని అధికారులు రోలింగ్ షీల్డ్‌ను అందుకున్నారు. బుధవారం ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య చేతుల మీదుగా ఉద్యోగులకు అందజేసి మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా ఎల్‌హెచ్‌డీ, కంటి న్యూస్ మైనర్ విభాగంలో ఉత్తమ పనితీరుకు గనికి రోలింగ్ షీల్డ్ వచ్చిందని గుర్తు చేశారు. ఇది గనిలో పని చేస్తున్న అందరి ఉద్యో గుల సమష్టి కృషి అని అభినందించారు. ఇదే స్ఫూర్తితో రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తూ గనిని లాభాల వాటాల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం ఎం రాముడు, ప్రాజెక్టు అధికారి ఎ. నెహ్రూ, గ్రూప్ ఇంజినీర్ చంద్ర శేఖర్, గని మేనేజర్ పీ రవికిరణ్, సర్వే అధికారి అఫ్సర్‌ఫాషా, డీవైపీఎం శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ, ఏజీపీలకు సన్మానం

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 25: గోదావరిఖని జిల్లా కోర్టు జీపీగా శంతన్‌కుమార్, మున్సిఫ్ కోర్టు ఏజీపీగా టీ సౌజన్యలు ఇటీవల నియామకపై హర్షం వ్యక్తం చేస్తు బుధవారం కోర్టు ఆవరణలో కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షుడు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. తమ నియామకం పట్ల మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు లీగల్ సెల్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీశ్, ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్, కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్, లీగల్ సెల్ నాయకులు మాదాసు శ్రీనివాస్, ముష్కే రవికుమార్, గోట్లి నరేశ్ ఉన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

అంతర్గాం, డిసెంబర్ 25: మండలంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను తహసీల్దార్ తూము రవీందర్ బుధవారం తనిఖీ చేశారు. ముర్మూరులో జరుగుతున్న సర్వే పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులను మాత్రమే ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని సూచించారు. ఆయన వెంట కార్యదర్శి ఎస్.కమల, కారోబార్ పితాంబర్ తదితరులున్నారు.

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్25: కాల్వశ్రీరాంపూర్, గంగారం, మంగపేటలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను డీపీవో వీరబుచ్చయ్య బుదవారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న సర్వే తీరును ఎంపీవో కిరణ్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు సర్వే చేసి త్వరగా సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇక్కడ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

నేత్రదాత సంస్మరణ సభ

కమాన్‌పూర్, డిసెంబర్ 25:మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి రాజమ్మ ఇటీవల మృతి చెందగా సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసి మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించారు. ఈమేరకు బుధవారం ఆమె ఇంటి వద్ద సంస్మరణ సభ నిర్వహించారు. నేత్ర, అవయవదానంపై అవగాహన కల్పించారు. నేత్రదాత కూతురు జంగపల్లి లక్ష్మి, మనవడు సతీశ్, లావణ్య, రజిత, బుచ్చిబాబు, అనూషలను అభినందించి ప్రశంసపత్రం అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సభ్యులు మచ్చగిరి రాము, చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షుడు జంగపల్లి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొడుకు చేసిన అప్పులు తీర్చలేక..

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్25: కొడుకు చేసిన అప్పులు తీర్చలేక మనస్తాపంతో తండ్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అంకంపల్లిలో జరిగింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని అంకంపల్లికి చెందిన జిల్లాల ఆగయ్య(46) గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు కరీంనగర్‌లో ఉంటున్నాడు. చిన్న కుమారుడు మంచిర్యాల లో ఉంటూ సెంట్రింగ్ సామాను కొనుగోలు చేసుకొని, సెంట్రింగ్ పనులు చేస్తూ అప్పుల పాలయ్యాడు. కొడుకు చేసిన అప్పులు ఎలా తీర్చాలని మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో తండ్రి జిల్లాల ఆగయ్య మంగళవారం పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు పెద్దపల్లి దవాఖానకు తరలించి, ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ బుదవారం మృతి చెందాడు. భార్య వినోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్ తెలిపారు.

రామగుండంలో తెగిపడిన చెయ్యి..

జ్యోతనగర్(రామగుండం), డిసెంబర్ 25: రామగుండంలోని వారసంత ఏరియాలో బుధవారం ఉదయం ఓ వ్యక్తి కుడి అరచేతి వేళ్ల భాగం కనిపించడంతో కలకలం రేపింది. కుక్క చెయ్యి భాగాన్ని నోట కరుచుకోని ఇక్కడ పడేయడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే సోమవారం తెల్లవారుజామున రామగుండంలోని ఖబరస్తాన్ పెద్దంపేట రైల్వేట్రాక్ ఏరియాలో వ్యక్తి తన ఆరచేయ్యి భాగంను కోల్పోయి రక్తస్రావంతో పడిఉండగా పెట్రోలింగ్ సిబ్బంది గుర్తించగా, వెంటనే 108 ద్వారా జీఆర్‌పీ పోలీసులు గాయపడిన వ్యక్తిని గోదావరిఖని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అనంతరం అక్కడి నుంచి కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతున్నాడు. కుక్కలు వెంబడించాయని, తన చెయ్యి లేదని మాత్రమే పేర్కొంటున్న బాధితుడు తన పేరు, నివాసం, ప్రమాద సంఘటనను సరిగా చెప్పలేకపోతున్నట్లు జీఆర్‌పీ పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో బాధితుడి ఆరచేయ్యిని కుక్కలు తీసుకోని వారంతపు సంతా ఏరియాకు తీసుకురావడంతో స్థానికంగా చేయ్యి కలకలం రేగింది.

నమస్తే తెలంగాణ CLASSIFIED

పాస్‌పోర్ట్ పోయినది

★భూక్య మహేష్, S/o. భూక్య రామోజీ, గ్రా|| దేవునిగుట్ట తండా, మం|| ఎల్లారెడ్డిపేట్, రాజన్న సిరిసిల్ల జిల్లా, నా పాస్‌పోర్టు నెం. K2584459 దేవునిగుట్ట తండా నుండి గొల్లపల్లికి ప్రయాణం చేస్తుండగా పోయింది. దొరికిన వారు సంప్ర|| 96181 29910.
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

ముత్తారం, డిసెంబర్ 25: తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ కి పాల్పడ్డారు. బీరువాలో గల బంగారం, నగదు చోరీ అయిన సంఘటన మండలం లోని ఓడేడు గ్రామంలోని బోగి శారద, రాజు ఇంట్లో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బుధవారం ఉదయం వ్యవసాయ పనుల అవసరం నిమిత్తం డబ్బుల కోసం బీరువా చూడగా రూ. 20 వేలు, ఐదున్నర తులాల బంగారం అపహరణకు గురైనట్లు గుర్తించారు. సోమవారం తమ బీరువాలో నగదు, బంగారం ఉన్నట్లు వారు తెలిపారు. మరుసటి రోజు బీరువాను పరిశీలించలేదన్నారు. బుధవారం ఉదయం అవసరం కోసం బీరువా తీసి చూడగా ఒక చోట ఉన్న రూ. 20వేలు, నెక్లెస్, హారం, కమ్మలు కనిపించలేదని, అందులోనే మరో చోట ఉన్న రూ. 8వేలు, వెండి పట్టగొలుసులు ఉన్నాయన్నారు. రోజులాగే ఇంటికి తాళం వేసి అక్కడే పెట్టడం అలవాటన్నారు. బీరువా డోర్ కు తాళం లేదని, లోపలి లాకర్ కు తాళం ఉండడంతో దానిని పగలకొట్టారని అన్నారు. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ముత్తారం పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అనంతరం డాగ్ స్వాడ్‌తో తనిఖీ చేసి ఫింగర్ ప్రింట్స్ సేకరించారు. ముత్తారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు బాధిత కటుంబం తెలిపింది.

డోలాయమానంలో కాంగ్రెస్ నాయకులు

- కమాన్‌పూర్‌లో అధికార పార్టీ శ్రేణుల్లో గందరగోళం

కమాన్‌పూర్, డిసెంబర్ 25: కమాన్‌పూర్ మండలంలో కొత్త పంచాయతీల ఏర్పాటు వ్యవహారం తో కాంగ్రెస్ నాయకులు డోలాయమానంలో పడ్డారు. కొత్త జీపీల ఏర్పాటు అంశంపై కాంగ్రెస్ నాయకులు ఒక్కతాటిపై లేకపోవ డం, తలోదారి అన్నట్టుగా వ్యవహరిస్తుండడ మే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తున్నది. ఒక్కో నాయకుడైతే ఓ పంచాయతీల విభజన వద్దు అంటూ మరోవైపు విభజన ముద్దు అంటూ వ్యవహరిస్తుండడంతో ఆ పార్టీలో గందరగోళ పరిస్థితి నెలకొంది.

బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మండలంలో కొత్త జీపీల ఏర్పాటుపై వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రెండు నాల్కల ధోరణి అవలంభిస్తున్న కమాన్‌పూర్ కాంగ్రెస్ నేతల గొంతుల్లో పచ్చి వెలక్కాయ పడ్డ చందంగా మారింది. గతంలో మండల విభజన సమయంలో చిన్న మండలంగా మార్చారని గొంతెత్తి నినదించిన అప్పటి కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి రాగానే గొంతులో స్వరం తప్పినట్లు అయినట్టుంది అంటూ ఎద్దేవా చేసే పరిస్థితి నెలకొందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు ఇటు, అటు అంటూ రెండు పడవలపై అడుగులు వేయకుండా వైషమ్య భేదాలు వీడి, ఒకే నావపై ప్రయాణిస్తూ స్పష్టమైన వైఖరి వెల్లడిస్తారా, లేదా అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం అంటూ వివరిస్తారా.. లేదా చడీ సప్పుడు లేకుండా మౌనం వహిస్తారా అన్నది మాత్రం మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

డీఆర్డీవోగా కలిందిని

పెద్దపల్లి, డిసెంబర్25: డీఆర్డీవోగా ఎం కలిందినిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆదిలాబాద్ జేపీపీ డిప్యూటీ చీఫ్ ఎక్స్‌క్యూటివ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న కలిందిని పెద్దపల్లి డీఆర్డీవోగా డిప్యూటేషన్‌పై రానున్నారు. ఇక్కడ పని చేస్తున్న డీఆర్డీవో ఆర్ రవీందర్ డిప్యూటేషన్‌పై ఆదిలాబాద్ డీఆర్డీవోగా వెళ్లనున్నారు. ఈమేరకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ ఉత్వరులు జారీ చేశారు.

చిన్నకల్వల గ్రామ కమిటీల నియమకం

సుల్తానాబాద్‌రూరల్,డిసెంబర్25:ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు రుద్రరపు శ్రావణ్, కనుకం శంకర్ ఆధ్వర్యంలో చిన్నకల్వల గ్రామ కమిటీలను బుధవారం ప్రకటించారు. ఎంఎస్పీ గ్రామశాఖ గౌరవాధ్యక్షుడిగా కల్వల నారాయణ, గౌరవ సలహాదారులుగా కల్వల శంకర్, అధ్యక్షులు జంగం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కల్వల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కల్వల రాము, సంయుక్త కార్యదర్శి కల్వల మల్లయ్య, ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులు కల్వల సమయ్య, ఉపాధ్యక్షులు కల్వల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి కొత్తూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కల్వల రాయలింగు, సభ్యులు కల్వల రఘు, రమేశ్, తిరుపతి, విజయ్, ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడిగా కల్వల ప్రశాంత్, ఉపాధ్యక్షులు కల్వల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేశ్, సంయుక్త కార్యదర్శి కల్వల ఉమేశ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంఎస్పీ ఉపాధ్యక్షుడు అడ్లూరి గంగారావు, తదితరులు ఉన్నారు.

కమాన్‌పూర్‌ను నగర పంచాయతీగా ఏర్పాటు చేయాలి

కమాన్‌పూర్, డిసెంబర్ 25ః కమాన్‌పూర్ గ్రామ పంచాయతీని నగర పంచాయతీగా ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చిన్న పంచాయతీలు నిధుల కొరతతో కొట్టుమిట్టాడుతున్నాయని తెలిపారు. కమాన్‌పూర్ జీపీ నుంచి ఇప్పటికే సిద్ధిపల్లె, శాలపల్లె, బుర్రకాయల పల్లెలతో సిద్ధిపల్లె జీపీ ఏర్పాటు చేసి కమాన్‌పూర్ విస్తీర్ణాన్ని కుదించినట్లు తెలిపారు. మరోమారు కిష్టంపల్లె, మాపూజీ నగర్, పిల్లి పల్లెలతో కలిపి కిష్టంపల్లె నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కుట్ర జరుగుతుం దన్నారు. దీంతో కమాన్‌పూర్ విస్తీర్ణం కుచించుకుపోతుందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో కమాన్‌పూర్ విస్తీర్ణం పెరిగే అవకాశాలు సన్నగిల్లే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా కమాన్‌పూర్ జీపీ నుంచి మరో నూతన జీపీ విభజన జరగకుండా ప్రయత్నించాలన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి గతంలో ఏర్పాటు చేసిన సిద్ధిపల్లె జీపీని కమాన్‌పూర్‌లో విలీనం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు జంగపల్లి అజయ్, మట్ట శంకర్, మచ్చగరి రాము, మల్లారపు అరుణ్, కొయ్యడ సతీష్, వడ్లకొండ తిరుపతి, జంగపల్లి సారయ్య, కొమ్ము శ్రీనివాస్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

చీటి డబ్బులతో పరార్

పెద్దపల్లి టౌన్, డిసెంబర్25: పట్టణంలోని శివాలయం వీధిలో నివాసం ఉండే చీటి వ్యాపారి ప్రసాద్ కొద్ది రోజులుగా నమ్మకంగా ఉంటూ దాదాపు రూ. 6 కోట్ల విలువైన చీటి నడుపుతున్నాడు. అదే వీధిలో ఉంటున్న పూజారులు, బంగారు ఆభరణల వ్యాపారులు, బట్టల దుకాణం, తదితర చేసే వ్యాపారులు పెద్ద మొత్తంలో చిట్టిలు వేశారు. ఇదే అదునుగా భావించిన ప్రసాద్ దాదాపు రూ. 3 కోట్లు మేర వసూల్